తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం,
23 ఫిబ్రవరి,2026,
సంపుటి: 117
సంచిక :3
వేల: రూ.5/-

Published From:Hyderabad,Circulated:Hyderabad,Nalgonda,khammam,Rangareddy,Sangareddy,Warangal,Kurnool,Amaravathi,Krishna

డిజిటల్ మోసాల బారిన పడొద్దు

బ్యాంకు ఖాతాల పాస్‌వర్డ్స్ తరుచుగా మార్చండి
కేవైసీ అప్‌డేట్, రీ కేవైసీ చేసేందుకు చిరాకు పడొద్దు
బ్యాంకు ఖాతాల భద్రత కోసమే ఈ ప్రక్రియ
131వ మన్ కీ బాత్‌లో
దేశ ప్రజలకు ప్రధాని మోదీ కీలక హెచ్చరిక!

హైదరాబాద్, ఫిబ్రవరి 22,తరంగాలు : దేశంలో డిజిటల్ మోసాలు పెరిగిపోతున్నాయి. శాంతి భద్రతల పరిరక్షణ కంటే డిజిటల్ మోసాలను కట్టడి చేయటం పోలీసులకు పెద్ద కష్టంగా మారింది. ప్రజలలో అవగాహన కల్పిస్తున్నా సరే ఎక్కడో ఒక చోట ప్రజలు మోసపోతూనే ఉన్నారు. ఈ క్రమంలో తాజాగా నేడు మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ డిజిటల్ మోసాలపైన ప్రజలను

నీటి హక్కుల్లో రాజీలేదు

- గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిస్తాం
- తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం
- దేవాదుల ఎత్తిపోతల పథకంపై స్థల పరిశీలన, సమగ్ర సమీక్ష
- రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం

ములుగు, ఫిబ్రవరి 22 (తరంగాలు ప్రతినిధి): గోదావరి నదీ జలాల వినియోగం, వాటిపై తలెత్తిన వివాదాలు, ప్రాజెక్టుల నిర్మాణం వంటి అన్ని అంశాలపై శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో సమగ్రంగా ఒకరోజు చర్చ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుతామని పునరుద్ఘాటించారు. నీటి హక్కుల విషయంలో అనవసర గందరగోళం సృష్టించవద్దని సూచించారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం పంప్ హౌస్‌ను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. ఇంజనీర్లతో మాట్లాడి ప్రాజెక్టు పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. దేవాదుల ఇంటేక్ పాయింట్ వద్ద మోటార్లను పరిశీలించిన అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులను 2లో

న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం

కుమ్మెర ఘటనపై తీన్మార్ మల్లన్న ఆగ్రహం
బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటింపు
కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ
ప్రజల ప్రాణ భద్రతను కాపాడలేని నాయకత్వానికి పదవుల్లో ఉండే హక్కు లేదు
ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు రాజీనామా చేయాలని డిమాండ్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 22 (తరంగాలు ప్రతినిధి):నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా రజక సోదరులపై జరిగిన దాడిలో ఓ పసికందు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర ఆవేదన వ్యక్తం చే శారు. ఈ ఘటనపై అధికార పార్టీ నేతలు స్పందించకపోవడం, బాధిత కుటుంబానికి న్యాయం చేయడంలో విఫలమవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రజల ముందుకు 2లో

రామచందర్ రావు అరెస్ట్ అప్రజాస్వామికం

సంఘీభావం తెలపడం నేరమా? అని ప్రశ్న
హౌస్ అరెస్టులపై తీవ్ర ఖండన
ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నారని ఈటెల రాజేందర్ ఆరోపణ

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (తరంగాలు ప్రతినిధి): కామారెడ్డికి వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావును అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య అని ఎంపీ ఈటెల రాజేందర్ మండిపడ్డారు. సొంత పార్టీ ఎమ్మెల్యేకు సంఘీభావం తెలపడానికి వెళ్లడమే నేరమా అని ప్రశ్నించారు. హౌస్ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి

దేవ్‌జీ లొంగుబాటు!

హైదరాబాద్ ఫిబ్రవరి 22, తరంగాలు : మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర కమిటీ సభ్యుడైన నర్సింహారెడ్డితో పాటు మొత్తం 25 మంది ప్రత్యేక ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ లొంగుబాటును రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి నిర్ధారించారు. దేవ్‌జీతో పాటు మరికొందరు మావోయిస్టులు తెలంగాణ పోలీసులకు లొంగిపోయారని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం కూడా చెప్పారు. మావోయిస్టు పార్టీకి చెందిన కేంద్ర, రాష్ట్ర కమిటీల్లో తెలంగాణ వ్యక్తులు 15 మంది ఉన్నారని.. వారంతా లొంగిపోవాలని ఇటీవల రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి సూచించారు. వాస్తవానికి మల్లోజుల లొంగుబాటు తర్వాత వరసగా వివిధ స్థాయుల్లో ఉన్న మావోయిస్టు క్యాడర్ లొంగుబాటుకు తెలంగాణను వేదికగా చేసుకున్నారు. ఇదే క్రమంలో గత కొన్నాళ్లుగా కరీంనగర్‌కు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, రాజిరెడ్డిల లొంగుబాటుకు సానుకూల వాతావరణం కల్పించాలని ప్రజాసంఘాల నేతలు, మేధావులు

రక్షణ-విమానయాన రంగాల్లో ఏపీకి భారీ అవకాశాలు

ముఖ్యమంత్రి చంద్రబాబుతో డైనమాటిక్ టెక్నాలజీస్ ప్రతినిధుల విస్తృత చర్చ
రక్షణ తయారీ, ఏరోస్పేస్ విస్తరణపై సమగ్ర ప్రజెంటేషన్
పెట్టుబడులకు ఏపీ సిద్ధమని సీఎం స్పష్టం



అమరావతి, ఫిబ్రవరి 22 (తరంగాలు ప్రతినిధి): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో డైనమాటిక్ టెక్నాలజీస్ ప్రతినిధులు సీఎం క్యాంప్ కార్యాలయంలో భేటీ అయ్యారు. రక్షణ, విమానయాన రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపన అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి సంస్థ చైర్మన్ మరియు ప్రధాన కార్యనిర్వాహణ అధికారి ఉదయంత్ మల్హోత్రా, ఏరోస్పేస్ విభాగం ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పీ. చలపతి, డైరెక్టర్ అహిల్యా మల్హోత్రా, ప్రధాన కార్యనిర్వాహణ అధికారి ఆండ్రియా మిలానీ, యూరప్ వ్యాపార కార్యకలాపాల సీనియర్ ప్రతినిధి క్రిస్టినా లిడేగార్డ్ హాజరయ్యారు. సంస్థ 2లో

ఒగ్గు కథ వైభవాన్ని ప్రపంచానికి చాటే "గాడ్స్ ఇన్ ది వాయిస్" టీజర్ ఆవిష్కరణ

- తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఘనంగా ప్రారంభం
- తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే కల్చర్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న డాక్యుమెంటరీ
- దర్శకుడు డాక్టర్ జి. కుమారస్వామి, మూవీ టీమ్‌కు అభినందనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (తరంగాలు ప్రతినిధి): తెలంగాణ జాగృతి కార్యాలయంలో డాక్టర్ జి. కుమారస్వామి దర్శకత్వంలో రూపొందుతున్న "గాడ్స్ ఇన్ ది వాయిస్" డాక్యుమెంటరీ కల్చర్ ఫిల్మ్ టీజర్‌ను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. తెలంగాణ సాంప్రదాయ కళారూపమైన ఒగ్గు కథను ప్రపంచ వేదికపై ప్రతిష్టాత్మకంగా నిలబెట్టే ప్రయత్నంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారని ఆమె 2లో

THARANGALU DAILY NEWS
సోమవారం, 23 ఫిబ్రవరి,2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

డిజిటల్ మోసాల బారిన పడొద్దు

మొదటి పేజీ తరువాయి

అప్రమత్తం చేశారు.

డిజిటల్ అరెస్ట్ పై ప్రధాని మోదీ వ్యాఖ్యలు

ప్రధానమంత్రి మన్ కి బాత్ కార్యక్రమంలో డిజిటల్ అరెస్ట్ గురించి మరోసారి ప్రస్తావించారు. డిజిటల్ అరెస్ట్, డిజిటల్ మోసాలపై సమాజంలో ఇప్పటికే చాలా అవగాహన వచ్చిందన్నారు. అయితే ఇటువంటి సంఘటనలు ఇప్పటికీ మన చుట్టూ జరుగుతున్నాయన్నారు. ఇవి క్షమించరానివని, డిజిటల్ అరెస్టుకు, ఆర్థిక మోసానికి అమాయకులు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా, అవగాహనతో ఉండటం చాలా ముఖ్యమన్నారు.

కేవైసీ పట్ల అప్రమత్తంగా ఉండాలన్న ప్రధాని మోదీ

బ్యాంకు లావాదేవీల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, కేవైసీ- నో యువర్ కస్టమర్- పట్ల అప్రమత్తత అత్యంత ముఖ్యమైన అంశమని ప్రధాన మంత్రి మోదీ తెలిపారు. ఈ ప్రక్రియ అందరికీ తెలిసినప్పటికీ అప్రమత్తంగా ఉండాలన్నారు. మోసగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాన్నారు. బ్యాంక్ ఖాతా సురక్షితంగా ఉండేలా బ్యాంకులు ఎప్పటికప్పుడు తిరిగి- కేవైసీ నిర్వహిస్తాయన్నారు.

కేవైసీ పేరుతో సైబర్ మోసాలు .. జాగ్రత్త

ఇదే అవకాశంగా నేరస్థులు నకిలీ కాల్స్ చేస్తారని, ఎస్ ఎం ఎస్, లింకులను పంపుతారని, అలాంటప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. మీకు వచ్చే మెసేజ్ లను నమ్మొద్దని, అనుమానం ఉంటే నేరుగా బ్యాంకుకే వెళ్లి నిర్ధారించుకోవాలని సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సందేశాన్ని గమనించి,. కేవైసీని నవీకరించుకోవాలన్నారు. కేవలం బ్యాంక్ యాప్స్ లేదా బ్రాంచ్‌ల ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.

పాస్ వర్డ్స్ తరచూ మారుస్తూ జాగ్రత్తగా ఉండాలి

ఒకే పాస్ వర్డ్ చాలా కాలం పాటు ఉంచకుండా పాస్‌వర్డ్లు తరచూ మారుస్తూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రజలలో అప్రమత్తతే అన్నిటి కన్నా ముఖ్యమని, కనుక ప్రజలు డిజిటల్ మోసాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అప్రమత్తంగా లేకుంటే మీ కష్టార్జితం సైబర్ నేరగాళ్ళ పాలు అయ్యే ప్రమాదం ఉంటుందని ప్రధాని మోడీ హెచ్చరించారు.

నీటి హక్కులో రాజీలేదు

మొదటి పేజీ తరువాయి

ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయడానికి నిధుల సమీకరణపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిపారు.నీటి వివాదాల విషయంలో మొదట రెండు రాష్ట్రాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం, నదీ పరిపాలన బోర్డులు, ట్రిబ్యునళ్లు, సుప్రీంకోర్టు వరకు వెళ్లేందుకు సిద్ధమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నికర, మిగులు, వరద జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకుంటామని తెలిపారు. గత పదేళ్లలో ప్రాజెక్టుల నిర్లక్ష్యం వల్ల నష్టపోయామని, ఇకపై అలాంటి పరిస్థితి రానివ్వబోమని అన్నారు. రాష్ట్రంపై అప్పుల భారం ఉన్నప్పటికీ వచ్చే రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు తెలంగాణ ప్రజల ఆస్తి అని, వాటిని పునరుద్ధరించి ప్రజలకు ఉపయోగపడేలా చేస్తామని చెప్పారు. గోదావరి ప్రాజెక్టులను పూర్తి చేసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

రామచందర్ రావు అరెస్ట్ అప్రజాస్వామికం

మొదటి పేజీ తరువాయి

చర్యలతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసిన పాలనను ప్రజలు ఎలా తిప్పికొట్టారో గుర్తుచేశారు. అదే విధానాలను ఇప్పుడు ప్రభుత్వం అనుసరిస్తోందని విమర్శించారు. అధికార పార్టీ నేతలు గుండాయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే దాడులను ప్రోత్సహిస్తోందని అన్నారు. సంఘీభావం తెలిపేందుకు వెళు న్న బీజేపీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజలు తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రభుత్వం తన చర్యలపై పునరాలోచించాలని ఈటెల రాజేందర్ సూచించారు.

రక్షణ-విమానయాన రంగాల్లో

ఏపీకి భారీ అవకాశాలు

మొదటి పేజీ తరువాయి



ప్రతినిధులు రక్షణ తయారీ, ఏరోస్పేస్ విభాగాల్లో తమ సంస్థకు ఉన్న సాంకేతిక నైపుణ్యం, అంతర్జాతీయ అనుభవం, భాగస్వామ్యాలపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. యుద్ధ విమానాల భాగాలు, ఆధునిక రక్షణ పరికరాల తయారీ, గ్లోబల్ సరఫరా గొలుసులో తమ సంస్థ పాత్ర వంటి అంశాలను వివరించారు. భారతదేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో విస్తరణకు ఆసక్తి ఉన్నట్లు సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల అనుకూల విధానాలు, పారిశ్రామిక కారిడార్లు, నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు, పోర్టులు, రవాణా మౌలిక వసతుల గురించి వివరించారు. రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను ప్రముఖ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా అధునాతన పరిశ్రమలను ఆకర్షించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. పెట్టుబడులకు అవసరమైన అనుమతులు, భూమి కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం వేగవంతమైన చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు. రక్షణ, విమానయాన రంగాల్లో పెట్టుబడులు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడటంతో పాటు దేశ భద్రతా సామర్థ్యాన్ని కూడా బలోపేతం చేస్తాయని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

“గాడ్స్ ఇన్ ది వాయిస్” టీజర్ ఆవిష్కరణ

మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కల్వకుంట్ల కవిత, తెలంగాణ ఆత్మను, సంప్రదాయాలను, ఆధ్యాత్మిక మూలాలను ప్రతిబింబించేలా ఈ డాక్యుమెంటరీ రూపొందించబడిందని తెలిపారు. ఒగ్గు కథ వంటి పౌరాణిక-జానపద కళారూపం కేవలం వినోదం మాత్రమే కాదని, అది తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. అలాంటి కళారూపాన్ని ఆధునిక మాధ్యమం ద్వారా ప్రపంచానికి చాటే ప్రయత్నం ప్రశంసనీయం అని అభిప్రాయపడ్డారు. డాక్టర్ జి. కుమారస్వామి ఈ ప్రాజెక్టును అత్యంత అంకితభావంతో రూపొందిస్తున్నారని,తెలంగాణ సంస్కృతి పరిరక్షణకు ఇది ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. డాక్యుమెంటరీని అద్భుతంగా తెరకెక్కిస్తున్న దర్శకుడితో పాటు మూవీ టీమ్ మొత్తాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రతినిధులు, కళారంగ ప్రముఖులు, సాంస్కృతిక కార్యకర్తలు పాల్గొన్నారు. “గాడ్స్ ఇన్ ది వాయిస్” డాక్యుమెంటరీ తెలంగాణ జానపద సంపదను అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేసే మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.

న్యాయం జరిగే వరకు

పోరాటం చేస్తాం

మొదటి పేజీ తరువాయి

వచ్చి సమాధానం చెప్పాలని, అవసరమైతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణ భద్రతను కాపాడలేని నాయకత్వానికి పదవుల్లో ఉండే హక్కు లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తీన్మార్ మల్లన్న, పార్టీ తరపున రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఇది తక్షణ ఉపశమనం మాత్రమేనని, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చిన్నారి మృతితో ఏర్పడిన లోటు ఎప్పటికీ నిండదని, కానీ న్యాయం జరిగే వరకు పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బాధితులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఆయన, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు విధానంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ డీఎస్పీతో వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. అనంతరం కాలినడకన కుమ్మెర గ్రామానికి వెళ్లి చిన్నారి సమాధి వద్ద నివాళులు అర్పించారు. నిందితులు తాళాలు వేసి పరారైనట్లు పేర్కొంటూ, ఎక్కడ ఉన్నా చట్టం ముందు నిలబెట్టే వరకు వెనక్కి తగ్గబోమని హెచ్చరించారు. కులం పేరుతో జరుగుతున్న దాడులు ఆగాలని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

దేవ్‌జీ లొంగుబాటు!

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇటీవల ఆపరేషన్ కర్రెగుట్టల పేరిట వేలాది సాయుధ బలగాలను రంగంలో దింపి కేంద్రం మరోసారి మావోయిస్టుల మీద తీవ్ర ఒత్తిడి తెచ్చింది. దీంతో ప్రాణహాని లేకుండా చూస్తే లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నామనే సంకేతాలు దేవ్‌జీ తదితరుల నుంచి వచ్చినట్లు తెలుస్తోంది. హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో పట్టుబడిన మావోయిస్టుల్లో దేవ్‌జీ అంగరక్షకులు నలుగురు ఉండడం అనుమానాలకు తావిచ్చింది. ఆయన కదలికల సమాచారం నిఘా వర్గాలకు ఎప్పటికప్పుడు అందుతుందనే అనుమానాలు దీంతో బలపడ్డాయి. కాగా, మావోయిస్టుల లొంగుబాటును సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో చూపాలని పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. దేవ్‌జీ లొంగుబాటుతో మావోయిస్టు పార్టీ శకం ముగిసినట్లేనని ప్రజా సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. మరోవైపు మావోయిస్టు పార్టీ అగ్రనేత గణపతి ఆచూకీ ఇంకా లభించలేదని సమాచారం. ఆయన విదేశాలకు వెళ్లిపోయారనే ప్రచారం జరుగుతోంది. జగిత్యాల జిల్లా కోరుట్లలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన తిప్పిరి వెంకట నర్సయ్య, గంగుబాయికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. వారిలో తిరుపతి పెద్ద కుమారుడు. తిరుపతి ఇంటర్మీడియట్ వరకు కోరుట్లలో చదువుకున్నారు. కరీంనగర్‌లో డిగ్రీ చదువుతున్న సమయంలో 1984లో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. క్రమంగా మావోయిస్టు దళ నాయకుడిగా ఎదిగారు. దేవ్‌జీకి ఆయుధాల తయారీలో దిట్ట అనే పేరుంది. మావోయిస్టు మహిళా నాయకురాలు, నల్లగొండ జిల్లాకు చెందిన సృజనను అజ్ఞాతంలోఉన్నప్పుడే పెళ్లి చేసుకున్నారు. పోలీసు ఎన్‌కౌంటర్‌లో ఆమె మృతిచెందారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి 2025 సెప్టెంబరులో నియమితులయ్యారు. ఇదిలా ఉండగా, పెదనాన్న దేవ్‌జీ తమకు కొండంత ధైర్యమని ఆయన తమ్ముడి కూతురు సుమ అన్నారు. అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నాడన్న సమాచారంతో దేవ్‌జీ తమ్ముడు గంగాధర్, సుమ భావోద్వేగానికి లోనయ్యారు.

పరస్పర గౌరవం లేకుండా శాంతి సాధ్యమా?

డెస్క్, ఫిబ్రవరి 22 (తరంగాలు ప్రతినిధి): ప్రపంచం సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, మనసుల మధ్య దూరం పెరుగుతోందన్న భావన తరచూ వ్యక్తమవుతోంది. భిన్న సంస్కృతులు, భిన్న మతాలు, భిన్న ఆలోచనా విధానాలు కలిసి జీవిస్తున్న ఈ యుగంలో శాంతి, అవగాహన విలువలు మరింత కీలకంగా మారాయి. ఈ విలువలను గుర్తు చేస్తూ జరుపుకునే సందర్భమే ప్రపంచ శాంతి, అవగాహన దినం. ఇది కేవలం ఒక గుర్తింపు దినం కాదు; మానవత్వాన్ని ముందుకు పెట్టే సామూహిక సంకల్పం. శాంతి అనేది కేవలం యుద్ధం లేకపోవడం మాత్రమే కాదు. అది మనసుల మధ్య సమన్వయం, పరస్పర గౌరవం, విశ్వాసం. కుటుంబంలో విభేదాలు వచ్చినప్పుడు సంభాషణ ద్వారానే పరిష్కారం సాధ్యమవుతుంది. అదే విధంగా సమాజంలోనూ, దేశాల మధ్యనూ సంభాషణే శాశ్వత మార్గం. అభిప్రాయ భేదాలు సహజం. కానీ వాటిని ద్వేషంగా మార్చకుండా చర్చల ద్వారా పరిష్కరించగలిగితేనే శాంతి నిలుస్తుంది.అవగాహన లేకపోవడం వల్లే అనేక అపోహలు పుట్టుకొస్తాయి. ఒకరి సంస్కృతి, సంప్రదాయాలు, భావజాలం గురించి తెలియకపోవడం వల్లే విభేదాలు పెరుగుతాయి. భిన్నతలను అంగీకరించడం ద్వారా ఐక్యత బలపడుతుంది. పరస్పర గౌరవం పెరిగితే సమాజంలో శాంతి వాతావరణం ఏర్పడుతుంది. సహనం అనేది బలహీనత కాదు; అది సమాజ బలానికి సంకేతం.నేటి ప్రపంచంలో సమాచార ప్రవాహం అపారంగా ఉంది.కానీ సరైన అవగాహన లేకుంటే అదే సమాచారం విభేదాలకు కారణమవుతుంది. తప్పుడు ప్రచారం, అపోహలు, ద్వేష సందేశాలు సమాజాన్ని విభజించే ప్రమాదం ఉంది. అందుకే విమర్శనాత్మక దృక్పథం అవసరం. నిజానిజాలను తెలుసుకునే అలవాటు పెంపొందించాలి. విద్యాసంస్థలు, మీడియా, సామాజిక సంస్థలు శాంతి, అవగాహన విలువలను బలపరచాలి. ప్రపంచ శాంతి, అవగాహన దినం వ్యక్తిగత స్థాయిలోనూ మనకు పాఠం చెబుతుంది. కుటుంబంలో పరస్పర గౌరవం, కార్యాలయంలో సహకారం, సమాజంలో సహనం ఇవి శాంతియుత జీవనానికి అవసరమైన అంశాలు. చిన్నచిన్న చర్యలు కూడా పెద్ద మార్పుకు దారి తీస్తాయి. ఒక సానుకూల మాట, ఒక సహాయ చర్య, ఒక నిజాయితీ సంభాషణ శాంతిని బలపరుస్తాయి. అంతర్జాతీయ స్థాయిలోనూ ఈ విలువలు కీలకం. దేశాల మధ్య ఉద్రిక్తతలు సంభాషణ ద్వారానే తగ్గుతాయి. శాంతి చర్చలు, సహకార ఒప్పందాలు, పరస్పర గౌరవం ప్రపంచ స్థిరత్వానికి పునాది. యుద్ధం తాత్కాలిక పరిష్కారం ఇవ్వవచ్చు; కానీ శాశ్వత శాంతి సంభాషణ ద్వారానే సాధ్యం. యువతలో శాంతి భావన పెంపొందించాల్సిన అవసరం ఉంది.చిన్న వయసులోనే భిన్నతలను గౌరవించడం, సహనం అలవాటు చేసుకోవడం, పరస్పర అవగాహన పెంపొందించుకోవడం వంటి విలువలు నేర్పాలి.భవిష్యత్తు సమాజం యువత చేతుల్లో ఉంది. వారు శాంతి మార్గాన్ని ఎంచుకుంటే ప్రపంచం మరింత సానుకూల దిశగా సాగుతుంది. మొత్తంగా ప్రపంచ శాంతి, అవగాహన దినం మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తుంది విభేదాల కంటే సంభాషణ,ద్వేషం కంటే గౌరవం, అనుమానాల కంటే అవగాహన ముఖ్యమైనవి. మానవత్వమే అత్యున్నత విలువ. పరస్పర గౌరవంతో ముందుకు సాగితేనే శాంతియుత సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది.శాంతి అనేది ఒక లక్ష్యం కాదు;అది ప్రతి రోజూ ఆచరించాల్సిన జీవన విధానం. అవగాహన లేకపోవడం వల్లే అనేక విభేదాలు తలెత్తుతాయి.ఒకరి సంస్కృతి, సంప్రదాయాలు, భావజాలం గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తే పరస్పర గౌరవం పెరుగుతుంది. భిన్నతలను అంగీకరించడం ద్వారా ఐక్యత బలపడుతుంది. సమాజంలో శాంతి నెలకొనాలంటే సహనం, గౌరవం, పరస్పర విశ్వాసం అవసరం. నేటి ప్రపంచంలో సమాచార ప్రవాహం వేగంగా సాగుతోంది. కానీ సమాచారం మాత్రమే సరిపోదు; సరైన అవగాహన అవసరం.అపోహలు,తప్పుడు ప్రచారం విభేదాలకు దారి తీస్తాయి.అందుకే విమర్శనాత్మక దృక్పథం, నిజానిజాలను తెలుసుకునే ప్రయత్నం అవసరం. మీడియా, విద్యాసంస్థలు, సామాజిక సంస్థలు ఈ దిశగా బాధ్యతగా వ్యవహరించాలి.ప్రపంచ శాంతి, అవగాహన దినం వ్యక్తిగత స్థాయిలోనూ మనకు పాఠం చెబుతుంది. కుటుంబంలో పరస్పర గౌరవం, కార్యాలయంలో సహకారం, సమాజంలో సహనం ఇవి శాంతియుత జీవనానికి అవసరమైన అంశాలు. చిన్నచిన్న చర్యలు కూడా పెద్ద మార్పుకు దారి తీస్తాయి. ఒక చిరునవ్వు, ఒక సానుకూల మాట, ఒక సహకార చర్య శాంతిని బలపరుస్తాయి.మొత్తంగా శాంతి, అవగాహన విలువలు లేకుండా అభివృద్ధి అసంపూర్ణం. భిన్నతలను గౌరవిస్తూ ఐక్యతను పెంపొందించాలి. విభేదాల కంటే సంభాషణకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచ శాంతి, అవగాహన దినం మనకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తుంది మానవత్వమే అత్యున్నత విలువ.

బొగ్గుల శ్రీనివాస్ ది సుపారి హత్య

○బొగ్గుల శ్రీనివాస్ ది హత్యగా తేల్చిన పోలీసులు ○ఆర్థికలావాదేవీలే ప్రధాన కారణం ○మిత్రుడే కాలయముడైన వైనం ○నాలుగు బృందాలుగా ఏర్పడి శోధించి నలుగురు నిందితుల అరెస్ట్ ○స్వల్పకాలంలో కేసు కొలిక్కి తెచ్చిన సిబ్బందిని అభినందించిన ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి ○మీడియా సమావేశంలో వివరాలు వెల్లడి

పాలేరు ఆర్సీ, 22ఫిబ్రవరి (తరంగాలు) : రచయిత, యూటూబర్ బొగ్గుల శ్రీనివాస్ కారు ప్రమాద ఘటనలో మిస్టరీ వీడింది. పోలీసులు శ్రీనివాస్ ది సుపారీ హత్యగా తేల్చారు. అందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఖమ్మంరూరల్ ఏసీపీ కార్యాలయంలో ఆదివారం ఏసీపీ తిరుపతిరెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు. కేసు వివరాలు.. బొగ్గుల శ్రీనివాస్ అనుమానాస్పద మృతి ఘటనపై పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది. దర్యాప్తులో భాగంగా మృతుడుగొల్ల అలియాస్ బొగ్గుల శ్రీనివాస్ యూట్యూబ్, ఇన్ స్ట్రాగ్రాం లలో వీడియోలు చేస్తూ, హైదరాబాద్ లోఉంటున్నాడు. బొగ్గుల శ్రీనివాస్, కేసులో ప్రధాన నిందితుడు (ఏ1).మేకల వేణుమాధవ్ రెడ్డి సిల్వర్ జూబ్లీ కాలేజీలో చదువుకున్నారు. కాలేజీ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వెళ్ళిన క్రమములో ఒకరికొకరు పరిచయం అయ్యారు. బొగ్గుల శ్రీనివాస్ కు బొగ్గుల బీబీక్యూ పేరుతో జీఎస్టీ లైసెన్స్ కలదు. మేకల వేణుమాధవ్ రెడ్డి సొంతంగా "మేకా ప్రాజెక్ట్స్" అనే కంపనీ పెట్టి సబ్ కాంట్రాక్టర్ గా పనిచేయుచున్నాడు. మృతుడు శ్రీనివాసు కు చెందిన బొగ్గుల బీబీక్యూ పేరు మీద ఫేక్ ఇన్ వాయిస్ అండ్ సేల్స్ ఫైల్ చేసి మంచి లాభాలు సంపాదించ వచ్చని మేకల వేణుమాధవ్ రెడ్డి చెప్పగా, శ్రీనివాస్ సరేనని తన జీఎస్టీ లైసెన్స్ఉపయోగించుకున్నందుకు 50శాతం ప్రాఫిట్ ఇవ్వాలని చెబుతాడు. ఈవిధంగా, వారు 2022-25 వరకు జీఎస్టీ ఫైలింగ్స్ తో దాదాపు రూ. 90 లక్షలు సమపాదించినారు. అందులో శ్రీనివాస్ వాటా రూ. 45 లక్షలు కాగా, మేకల వేణుమాధవ్ రెడ్డిరూ. 15 లక్షల రూపాయలు శ్రీనివాసుకు యిచ్చినాడు. మిగతా 30 లక్షలు తనకు ఆర్థిక ఇబ్బందులు కావడము వలన తరువాత ఇస్తానని శ్రీనివాసుకు చెప్పినాడు. ఇదే క్రమములో జీఎస్టీ ఫ్రాడ్ కు సంబంధించి మేకల వేణుమాధవ్ రెడ్డి, మృతుడు శ్రీనివాస్ కు జీఎస్టీ డిపార్ట్మెంట్ నుండి నోటీస్ లు వచ్చినాయి. శ్రీనివాస్ లైసెన్సు ను సదరు డిపార్ట్మెంట్ వారు క్లోజ్ చేసినారు. దీంతో శ్రీనివాస్ తనకు చెల్లించాల్సిన ప్రాఫిట్ రూ.30 లక్షలు క్లోస్ అయిన జీఎస్టీ లైసెన్సు ను ఆక్టివ్ చేయాలని చెప్పినాడు. అట్టి లైసెన్సు యాక్టివేట్ చేయాలంటే దాదాపు కోటి రూపాయలకు పైనే జరిమానా కట్టవలసి ఉంటుంది. ఇట్టి విషయంలో వారి మధ్య వివాదాలు తలెత్తినాయి. ఆర్థిక ఒత్తిడి, లైసెన్సు యాక్టివేషన్ కు కోటి రూపాయలు, మృతుడి ఒత్తిడి తదితర కారణాల వల్ల ఏ1. మేకల వేణుమాధవ్ రెడ్డి, ఏ2 పోకల కోటేశ్వరరావు (అశ్వారావుపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), ఏ3 షేక్ అబ్దుల్ హఫీజ్, ఏ4 ఎమ్.డి. అజ్మత్ అలీ ఖాన్లతో కలిసి మృతుడిని హత్య చేయాలని కుట్ర పన్నినట్లు దర్యాప్తులో తేలింది. దీనికి గాను ఏ3 షేక్ అబ్దుల్ హఫీజ్, ఏ4 ఎమ్.డి. అజ్మత్ అలీ ఖాన్ లు 5 లక్షల సూఫారీ యిచ్చినారు. తేదీ 13.02.2026 రాత్రి మృతుడికి పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లిస్తామని నమ్మబలికి విజయవాడకు వెళ్దామని చెప్పి వాహనంలో తీసుకువెళ్లినట్లు తెలిసింది. 14.02.2026 తెల్లవారుజామున నకిరేకల్ నుండి జనగాం వైపు వెళ్ళే దారిలో జనసంచారం లేని ప్రదేశంలో కారులో నిందితులు కత్తులు, ఐరన్ రాడ్లతో మృతుని తలపై దాడి చేసి హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.హత్య అనంతరం ఇట్టి ఘటనను రోడ్డు ప్రమాదంగా చూపించేందుకు మృతదేహంతో పాటు వాహనాన్ని పాలేరు రిజర్వాయర్లో పడవేసినట్లు సమాచారం. సాంకేతిక ఆధారాలు, ఇతర సాక్ష్యాల ఆధారంగా నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిసింది. హత్యలో ఉపయోగించిన ఆయుధాలు, ఇతర భౌతిక సాక్ష్యాలను స్వాధీనం చేసుకునే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు అధికారి కూసుమంచి సీఐ. సంజీవ్ దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కేసు నమోదైన వెంటేనే చాకచక్యంగా వ్యవహరించి కూసుమంచి సీఐ సంజీవ్ ఆధ్వర్యంలో కూసుమంచి ఎస్సై జే నాగరాజు, నేలకొండపల్లి ఎస్సై పీ సంతోష్, తిరుమలాయపాలెం ఎస్సై టీ.జగదీష్, ప్రొహిబిషన్ ఎస్సై దివ్య లను నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి కేసు త్వరితగతిన నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. ఆదే విధంగా ఈ కేసులో సహకారం అందించిన నేలకొండపల్లి, తిరుమలయపాలెం, కూసుమంచి ఎస్సైలకు, సాంకేతిక సహకారం అందించిన శ్రీకాంత్, సతీశ్, వినయ్, ఉదయ్, సిబ్బంది పూర్ణ చందర్ రావు, శ్రీశైలం, శ్రీలత, సయ్యద్, శోబన్, సీతారాములు, హోమ్ గార్డ్ రాంబాబులను ఈ సందర్భంగా ఏసీపీ అభినందించారు.

యూనివర్సిటీ జంక్షన్ లో బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలి

గోపాలపురం కంటెస్టెడ్ కార్పొరేటర్ రావుల వెంకట రమేష్ గౌడ్

వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22,తరంగాలు : కేయూ కూడలి నుంచి హుజురాబాద్, కరీంనగర్ వైపు వెళ్లే ప్రయాణికులు బస్సు సెంటర్ లేక అనేక అవస్థలు పడుతున్నారని ప్రజల సౌకర్యం దృశ్య వెంటనే అనతాధికారులు బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేయాలని కంటెస్టెడ్ కార్పొరేటర్ రావుల వెంకట రమేష్ గౌడ్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. హనుమకొండ నుండి హుజురాబాద్ మీదుగా కరీంనగర్ మరియు జమ్మికుంట పట్టణాల మీదుగా వివిధ ప్రాంతాలకు నిత్యం వందల సంఖ్యలో ప్రజలు ప్రయాణం కొనసాగిస్తూ ఉంటారని తెలిపారు హెడ్ క్వార్టర్స్ నుంచి హుజురాబాద్ వైపు వెళ్లే ప్రధాన రహదారి కేయూ కూడలికి ముందు బస్సుల కోసం ప్రయాణికులు బస్ షెల్టర్ లేక ఎండలోని వేచి చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే నూతన బస్ షెల్టర్ ను ఏర్పాటు చేసి ప్రయాణికుల కష్టాలను తీర్చాల్సిందిగా వెంకటరమేష్ గౌడ్ ఉన్నతాధికారులను వేడుకున్నారు.

కొచ్చిలో సమగ్ర సిబ్బంది నివాస సముదాయం ప్రారంభం

- కేంద్ర పారిశ్రామిక భద్రతా దళ మహానిర్దేశకుడు ప్రవీర్ రంజన్ చేతుల మీదుగా ఆవిష్కరణ
- ఐదు దశాంశం ఇరవై ఆరు ఎకరాల్లో హరిత ప్రాంగణ నిర్మాణం
- ఆరు వందల యాభై ఐదు మంది సిబ్బందికి కేంద్రీకృత వసతి సదుపాయం

కొచ్చి, ఫిబ్రవరి 22 (తరంగాలు ప్రతినిధి): కేంద్ర పారిశ్రామిక భద్రతా దళ మహానిర్దేశకుడు ప్రవీర్ రంజన్ కొచ్చిలో విమానాశ్రయ భద్రతా విభాగం వద్ద నిర్మించిన సమగ్ర సిబ్బంది నివాస సముదాయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దళానికి చెందిన ఉన్నతాధికారులు, విమానాశ్రయ నిర్వహణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఐదు దశాంశం ఇరవై ఆరు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ సముదాయం సుమారు ఒక లక్ష పది వేల చదరపు అడుగుల నిర్మాణంతో రూపొందించబడింది. సౌరశక్తి వినియోగంతో పాటు విస్తృత వృక్షారోపణ చేపట్టి పర్యావరణ హితంగా ప్రాంగణాన్ని అభివృద్ధి చేశారు. ఒకే ప్రదేశంలో ఆరు వందల యాభై ఐదు మంది సిబ్బందికి వసతి కల్పించే విధంగా అన్ని ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. సిబ్బంది సంక్షేమం, మౌలిక వసతుల బలోపేతం, భద్రతా సిద్ధత పెంపు లక్ష్యంగా ఈ ప్రాజెక్టు నిర్మించబడినట్లు అధికారులు తెలిపారు. మెరుగైన నివాస వసతులతో దళ సిబ్బంది మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలరని పేర్కొన్నారు. దేశ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న కేంద్ర పారిశ్రామిక భద్రతా దళానికి ఈ సమగ్ర నివాస సముదాయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

ఆరోగ్యకర ఆహారం శరీరానికి శక్తి, జీవితానికి స్థిరత్వం

డెస్క్, ఫిబ్రవరి 22 (తరంగాలు ప్రతినిధి): ఆధునిక జీవనశైలి వేగం పెరిగిన కొద్దీ ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయి. పనిభారం, ఒత్తిడి, సమయాభావం, అసమతుల ఆహారం, కూర్చునే అలవాట్లు ఇవి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోగ్యకర జీవనశైలి ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ జరుపుకునే సందర్భమే ప్రపంచ ఆరోగ్యకర జీవనశైలి అవగాహన దినం. ఇది కేవలం ఒక గుర్తింపు దినం మాత్రమే కాదు; మన జీవన విధానాన్ని పునఃపరిశీలించుకునే అవకాశం.
ఆరోగ్యకర ఆహారం జీవన నాణ్యతకు పునాది. సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. అధిక కొవ్వు, అధిక చక్కెర, అధిక ఉప్పు ఉన్న ఆహారాల వినియోగం పెరగడం వల్ల మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, రక్తపోటు వంటి సమస్యలు పెరుగుతున్నాయి. అందుకే పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, ప్రోటీన్ సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవడం అవసరం. తాత్కాలిక రుచికన్నా దీర్ఘకాల ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా చూడాలి. వ్యాయామం శారీరక దృఢత్వానికి కీలకం. ప్రతిరోజూ కనీసం కొంత సమయం నడక, యోగా, క్రీడలు లేదా ఇతర శారీరక కార్యకలాపాలకు కేటాయిస్తే శరీరం చురుకుగా ఉంటుంది. కూర్చునే జీవనశైలి అనేక వ్యాధులకు కారణమవుతోంది. క్రమమైన వ్యాయామం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీర బరువును నియంత్రిస్తుంది. మానసిక ఉల్లాసాన్ని కూడా పెంచుతుంది. మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలు ఆధునిక జీవనంలో సాధారణమయ్యాయి. ధ్యానం, విశ్రాంతి, కుటుంబంతో సమయం గడపడం, ప్రకృతితో మమేకం కావడం వంటి అలవాట్లు మానసిక ప్రశాంతతను అందిస్తాయి. మానసిక ప్రశాంతత లేకుండా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం కాదు. శరీరం, మనసు రెండూ సమతుల్యంగా ఉండాలి.
ఆరోగ్యకర జీవనశైలి అనేది ఒక్కరోజులో సాధ్యమయ్యే మార్పు కాదు. అది క్రమశిక్షణతో కూడిన అలవాట్ల మార్పు. ఉదయం సమయానికి లేవడం, సమయపాలన, సమతుల ఆహారం, క్రమమైన వ్యాయామం, సరైన నిద్ర ఇవి జీవన విధానంలో భాగం కావాలి. చిన్నచిన్న మార్పులు కూడా దీర్ఘకాలంలో పెద్ద ఫలితాలను ఇస్తాయి.నిరోధమే ఉత్తమ చికిత్స అనే భావన ఈ దినం ప్రధాన సందేశం. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్సకంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఆరోగ్యంపై పెట్టే సమయం, శ్రమ భవిష్యత్తులో లాభదాయకం. ఆరోగ్యకర జీవనశైలి పాటించడం ద్వారా వైద్య ఖర్చులు తగ్గుతాయి. జీవన నాణ్యత మెరుగుపడుతుంది. సమాజ స్థాయిలోనూ



ఆరోగ్య అవగాహన అవసరం. పాఠశాలల్లో ఆరోగ్య విద్య, కార్యాలయాల్లో ఆరోగ్య కార్యక్రమాలు, సమాజంలో పరిశుభ్రతపై చైతన్యం ఇవి సమిష్టి ఆరోగ్యానికి దోహదపడతాయి. ఆరోగ్యంగా ఉన్న ప్రజలే దేశ అభివృద్ధికి బలమైన పునాది. మొత్తంగా ప్రపంచ ఆరోగ్యకర జీవనశైలి అవగాహన దినం మనకు ఒక స్పష్టమైన పిలుపు ఇస్తుంది ఆరోగ్యమే నిజమైన సంపద. మంచి ఆహారం, క్రమమైన వ్యాయామం, మానసిక ప్రశాంతతను అలవాటు చేసుకుంటే జీవితం సంతోషకరంగా మారుతుంది. అలవాట్లలో మార్పే ఆరోగ్య భద్రతకు మార్గం. వ్యక్తిగత ఆరోగ్యం బలపడితేనే సమాజం బలపడుతుంది. మానసిక ప్రశాంతత కూడా సమగ్ర ఆరోగ్యానికి అవసరం. ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ధ్యానం, విశ్రాంతి, కుటుంబంతో సమయం గడపడం వంటి అలవాట్లు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం.
ఆరోగ్యకర జీవనశైలి అనేది ఒక్కరోజులో సాధ్యమయ్యేది కాదు. అది అలవాట్ల మార్పుతో సాధ్యమవుతుంది. చిన్నచిన్న మార్పులు పెద్ద ఫలితాలు ఇస్తాయి. ఉదయం త్వరగా లేవడం, సమయపాలన, సమతుల ఆహారం, నియమిత వ్యాయామం--ఖశ్రీశ్రీ ఇవి జీవితంలో శాశ్వత మార్పుకు దారి తీస్తాయి.
ప్రపంచ ఆరోగ్యకర జీవనశైలి అవగాహన దినం మనకు ఒక స్పష్టమైన సందేశం ఇస్తుంది---నిరోధమే ఉత్తమ చికిత్స. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే, ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఆరోగ్యంపై పెట్టే సమయం, శ్రమ భవిష్యత్తులో లాభదాయకం.
మొత్తంగా ఆరోగ్యకర జీవనశైలి వ్యక్తిగతంగానే కాక సమాజానికి కూడా అవసరం. ఆరోగ్యంగా ఉన్న ప్రజలే అభివృద్ధికి బలమైన పునాది. మంచి ఆహారం, వ్యాయామం, మానసిక ప్రశాంతతను అలవాటు చేసుకోవడం ద్వారా మన జీవితం సంతోషకరంగా మారుతుంది. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సత్యాన్ని గుర్తుచేసే సందర్భమే ఈ దినం.

ఎన్నికల వరకే రాజకీయాలు

ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలి
ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి
ఏదులాపురం మున్సిపల్ పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 22, తరంగాలు : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.మంత్రి పొంగులేటి ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీకి నూతనంగా చైర్ పర్సన్ గా ఎంపికైన అనిత,వైస్ చైర్మన్ నవీన్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లకు అభినందనలు తెలిపారు.ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిందని, ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై మాత్రమే దృష్టి సారించాలని అన్నారు.ఏదులాపురం మున్సిపాలిటీ చాలా విశాలంగా ఉంటుందని, ఇక్కడ ఓపెన్ ప్లేస్ చాలా ఉన్నదని,అనేక మౌళిక వసతుల కల్పన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా ఏదులాపురంను అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.ప్రతి కౌన్సిలర్ రోజు ఉదయం వార్డు పరిధిలో పర్యటిస్తూ జరిగే పారిశుధ్య పనులను, అభివృద్ధి పనులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. ప్రతి పని డబ్బుతోనే జరగదని మన పని తీరు ఆధారంగా అనేక మంచి కార్యక్రమాలు అమలు చేయవచ్చని తెలిపారు. వారానికి కనీసం ఐదు రోజులు రెండు గంటల పాటు వార్డులో సమయం గడపాలని అన్నారు. 15 రోజులలో మరొక సమావేశం నిర్వహించి విడతల వారీగా ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టాలి అనే అంశంపై సమావేశం నిర్వహిస్తామని అన్నారు.మున్సిపాలిటీలో క్షేత్రస్థాయి పర్యటనలు ఓపెన్ ప్లాట్లలో నీరు నిలవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడడం గమనించామని, నాలాల ఆక్రమణల తొలగింపు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా జీవితంలో మనకు వచ్చిన అవకాశాన్ని పేదలకు మంచి చేసేందుకు

వినియోగించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మునవర్ అలీ, మునిసిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏదులాపురం నూతన చైర్మన్,వైస్ చైర్మన్ మూడో వార్డు కౌన్సిలర్ లకు సన్మానం

ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్

ఖమ్మం జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 22,తరంగాలు ఖమ్మం సాయి గణేష్ నగర్ లోని ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ క్యాంప్ ఆఫీస్ లో నూతనంగా ఎన్నికైన ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మూడో వార్డు కౌన్సిలర్ కొమరగిరి సత్యావతి సుమన్ లను ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువా లు కప్పి,బొకేలు అందచేసి సన్మానించారు.ఈసందర్భంగా ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి మాట్లాడుతూ తాము ప్రతి రోజు స్విమ్మింగ్ చేసే గురుదక్షిణ ఫౌండేషన్ మున్నేరు ప్రాంతం ఏదులాపురం మున్సిపల్ పరిధిలో ఉన్నందువల్ల గౌరవ సూచకంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లను కలిసి సన్మానించామని, అదేవిధంగా మూడో వార్డు నుండి మా అసోసియేషన్ ఎక్జిక్యూటివ్ మెంబర్ కొమరగిరి సుమన్ భార్య సత్యావతి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన సందర్భంగా వారిని సన్మానించామని పేర్కొన్నారు.ప్రతి రోజు దాదాపు రెండు వందల మంది స్విమ్మర్లు గురుదక్షిణ ఫౌండేషన్ దగ్గర మున్నేరు లో ఈత కొడుతుంటామని, వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కువ సంఖ్యలో వస్తారని దాదాపు నాలుగు వందల మంది పైగా ఉంటారని, మున్నేరు కు నిర్మిస్తున్న కరకట్ట కు రెండు వైపులా మెట్లు నిర్మించాలని ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ ను కోరినట్లు తెలిపారు.ఈత నేర్చుకోవడానికి బాలికలు, మహిళలు కూడా వేసవిలో వస్తారని వారి సౌకర్యార్థం రెండు స్నానపు గదులు బట్టలు మార్చుకోవడానికి ప్రభుత్వం నుండి ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిరిపురపు బుజ్జి, అధ్యక్షుడు కోదాటి గిరి, ప్రధాన కార్యదర్శి మందపల్లి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనకంచి వీరభద్రం,గౌరవ సలహాదారులు కనకం జనార్ధన్ రావు, జాయింట్ సెక్రటరీ లు షేక్ జానీమియా, బోయిన విశ్వనాధం, ఎక్జిక్యూటివ్ మెంబర్ లు కొమరగిరి సుమన్,ఏ.యన్.ఆర్.,దోనే నాగేందర్ రెడ్డి,పద్మనాభ రెడ్డి,నల్లు వెంకట్ రెడ్డి,కొలికపాక నాగేశ్వరరావు,మద్ది నాగేశ్వరరావు,పరమేష్,మోరం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల బకాయిలు చెల్లించండి

ఖమ్మం జిల్లా బ్యూరో,ఫిబ్రవరి 22, తరంగాలు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు సత్వరం చెల్లించాలని, రానున్న రాష్ట్ర బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించటం ద్వారా పెన్షనర్ల వరుస మరణాలకు ముగింపు పలకాలని ఎస్జిపిఏటి నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.శనివారం కృషిభవన్ లో జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఎస్జిపిఏటి ముఖ్యకార్యకర్తల సమావేశంలో పెన్షనర్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లిప్త వైఖరి కారణంగా పెన్షనర్లు ఉద్యమించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కార్యదర్శి వివేరిఏసుపాదం విమర్శించారు. జిల్లాకలెక్టర్ కార్యాలయం వద్దగల ధర్నాచౌక్ లో ఈనెల 23 నుండి 26 వరకు జరిగే పెన్షనర్ల రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని పెన్షనర్లను జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య కోరారు.నగదు రహిత వైద్యం అందించాలని, పెండింగ్ డిఏలను మంజూరు చేసి పెన్షనర్లకు ఏకమొత్తంగా చెల్లించాలని, వెల్ నెస్ సెంటర్లలో వసతులు మెరుగుపరచి మెరుగైన సేవలు అందుబాటులోనికి తీసుకొని రావాలని,పిఆర్సిని సత్వరం ప్రకటించాలని, మార్కెట్ కమిటీలు మరియు గ్రంధాలయ సంస్థలలో పనిచేసిన పెన్షనర్లకు ట్రెజరీ ద్వారా పెన్షన్లు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కోరుతున్నదని జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు.సమావేశంలో గౌస్, నారాయణరావు, మైసయ్య, వెంకట్రామయ్య,సరోజిని ల మరణం పట్ల విచారం వ్యక్తం చేసి, సంతాపసూచకంగా మౌనం పాటించింది.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఉపాధ్యక్షులు పెదమళ్ళసత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, జల్లా వెంకటేశ్వర్లు, తాడి అంజలి సీనియర్ పెన్షనర్లు దుగ్గినేని శ్రీనివాసరావు, కల్వకుంట్ల హనుమంతరావు, జిల్లా నాయకులు రాధాకృష్ణ మూర్తి, ప్రసాదరావు, మధుకర్ రెడ్డి,సుధాకర్,కంచుమర్తి పుల్లయ్య, హుస్సేన్, నాగరాజు, వెంకట్రామనర్సయ్య, కృష్ణయ్య, చీదిరాలవెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటికి ఉద్యోగ ఉపాధ్యాయ వెల్ఫేర్ ఘన సన్మానం

ఖమ్మం జిల్లా బ్యూరో తరంగాలు :రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఏదులాపురం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ విజయ్ ప్రధాన కార్యదర్శి ఎర్రమల్ల శ్రీనివాసరావు అసోసియేట్ అధ్యక్షులు శోభన్ నాయక్, కిషన్ నాయక్ ,కోశాధికారి గంధసిరి మల్లయ్య సహాయ కార్యదర్శి సాయి బాబా. వై దేవయ్య, వి వెంకటరమణ, మద్ది పుల్లయ్య తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించి, అనంతరం మంత్రిని ఘనంగా సన్మానించారు.

మన్ కీ బాత్ -కార్యక్రమాన్ని వీక్షించిన వన్నాల వెంకటరమణ

హన్మకొండ ప్రతినిధి, ఫిబ్రవరి 22,తరంగాలు :ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని అద్వకేట్స్ కాలనీ లోని వారి స్వగృహంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ విక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అక్షర నీరాజనం విజయవంతం చేయండి

అటల్ శత జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి



పాలేరు ఆర్సీ,22 ఫిబ్రవరి (తరంగాలు): ఖమ్మం ఎస్ ఆర్ గార్డెన్ నందు మార్చి 1వ తేదీన భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా అటల్ జీ కు అక్షర నీరాజనం కార్యక్రమం ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మండడపు ప్రభాకర్ రెడ్డి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరవుతున్నారని బీజేపీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా వారితోపాటు విశిష్ట అతిథిలుగా రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారు. అదేవిధంగా అతిధులుగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్, మాజీ రాజ్య సభ సభ్యులు గరికపాటి రామ్మోహన రావు, బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవ రావు, పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు వారితోపాటు అతిథిలుగా ప్రముఖ కవి, రచయిత, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ ఆచార్యులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆంధ్ర భారత సామాజిక సాంస్కృతిక కళావిభాగం కన్వీనర్ అప్పల ప్రసాద్ తదితరులు హాజరు కానున్నట్లు ఆయన ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం అటల్ బిహారి వాజ్ పాయ్ శతజయంతి ఉత్సవాలలో 'అటల్ జీవి అక్షర నిర్మాణం కవితా సంకలనం' పుస్తక ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. బీజేపీ శ్రేణులు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మనసున్న మహారాజు ప్రిన్సిపాల్ రాజ్ కుమార్

పీపుల్స్ యువసేన ఆధ్వర్యంలో విద్యార్థికి ఆర్థికంగా చేయూత

పెద్దపల్లి,ఫిబ్రవరి22,తరంగాలు : పెద్దపల్లి జిల్లా,ధర్మారం మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి సివిల్స్ ప్రిపరేషన్ కి పీపుల్స్ యువసేన సమాచారం మేరకు ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఆర్థిక చేయుత అందించారు.కొత్తపల్లి గ్రామానికి చెందిన అజ్మీరా రాజేశ్వరి కుటుంబం లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువు పై, క్రీడలలో అపార ఆసక్తితో కష్టపడి కోటి చాకలి ఐలమ్మ యూనివర్సిటీ ఉమెన్స్ హైదరాబాద్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకొని, క్రీడలలో మూడు సార్లు జాతీయ స్థాయిలో రాణించి,గత కొన్ని నెలలుగా సివిల్స్ కి సన్నద్ధం అవుతుంది. ప్రిపరేషన్ కి అవసరమగు పుస్తకాల నిమిత్తం పీపుల్స్ యువసేన అధ్యక్షుడు మేకల సంజీవ్ ని సంప్రదించగా సేవాభావం కల్గిన స్థానిక ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి కి విద్యార్థి యొక్క పరిస్థితి చెప్పి సాయం చేయమని కోరగా తన వంతు సాయం గా రాజేశ్వరి పుస్తకాల కొరకు రూ,5000(ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయం చేశారు.భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి సామాజికంగా రుణం తీర్చుకోవాలని రాజ్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమం లో పీపుల్స్ యువసేన అధ్యక్షుడు మేకల సంజీవ రావు,ఉప అధ్యక్షుడు గాజుల తిరుపతి, జాయింట్ సెక్రటరీ దాసరి లక్ష్మణ్,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి, పీపుల్స్ యువసేన సభ్యులు బైకని నాగరాజు,కొమురయ్యా, ఓడ్నాల రాజ్ కుమార్, గుడెల్లి మహేష్,తుమ్మల రమేష్, వనం లక్ష్మణ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
సోమవారం, 23 ఫిబ్రవరి,2026

సద్ది అన్నం పాతకాలపు ఆహారంలో దాగి ఉన్న

ఆరోగ్య రహస్యం

దెస్క్, ఫిబ్రవరి 22 (తరంగాలు ప్రతినిధి): గ్రామీణ జీవన విధానంలో విడదీయరాని భాగం సద్ది అన్నం ఒకప్పుడు తెలుగు గ్రామీణ కుటుంబాల్లో ప్రతిరోజూ కనిపించే సాధారణ అల్పాహారంగా ఉండేదని పెద్దలు గుర్తుచేస్తున్నారు. రాత్రి మిగిలిన అన్నంలో నీరు పోసి మట్టికుండలో ఉంచి, ఉదయం తినే ఆహారాన్నే సద్ది అన్నంగా పిలుస్తారని చెబుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు ఈ ఆహారాన్ని తీసుకుని పొలాలకు వెళ్లేవారని పేర్కొంటున్నారు. తక్కువ ఖర్చుతో, తక్కువ శ్రమతో సిద్ధమయ్యే ఈ ఆహారం గ్రామీణ జీవనానికి అనువైనదిగా నిలిచిందని అంటున్నారు. పులియబడి వచ్చే పోషక గుణాలు సద్ది అన్నం రాత్రంతా నీటిలో నానబెట్టడం వల్ల సహజంగా పులియబడి అందులో సూక్ష్మజీవులు ఏర్పడతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇవి పేగు ఆరోగ్యానికి మేలు చేసే జీవకణాలుగా పనిచేస్తాయని పేర్కొంటున్నారు. జీర్ణక్రియ మెరుగుపడటంతో పాటు శరీరానికి అవసరమైన కొంత విటమిన్ లభిస్తుందని సూచిస్తున్నారు. వేసవి కాలంలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సద్ది అన్నం సహాయపడుతుందని పెద్దలు చెబుతున్నారు. సరళమైన కానీ శక్తివంతమైన ఆహారం సద్ది అన్నాన్ని ఉల్లిపాయ, పచ్చిమిరపకాయ, ఉప్పు, పెరుగు లేదా పచ్చడి తో కలిపి తింటారని గృహిణులు చెబుతున్నారు. కొందరు దీనిలో మజ్జిగ కలిపి తీసుకుంటారని పేర్కొంటున్నారు. పొలాల్లో గంటల తరబడి శ్రమించేవారికి ఇది తగిన శక్తిని అందించేదని చెబుతున్నారు. కార్బోహైడ్రేట్లు ఉండటం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. ఆధునిక జీవనంలో మళ్లీ గుర్తింపు నేటి కాలంలో సహజ ఆహారాలపై అవగాహన పెరగడంతో సద్ది అన్నం మళ్లీ ప్రాచుర్యం పొందుతోందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రోబయోటిక్ ఆహారంగా దీనిని కొందరు సూచిస్తున్నారని పేర్కొంటున్నారు. అయితే పరిశుభ్రత పాటించడం అత్యంత అవసరమని హెచ్చరిస్తున్నారు. సరిగ్గా తయారుచేసి, పరిమితంగా తీసుకుంటే సద్ది అన్నం శరీరానికి మేలు చేసే పాతకాలపు ఆరోగ్యకర ఆహారంగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

నిమ్మరసం..
సహజ చల్లదనం
శరీరానికి తాజాదనం

దెస్క్, ఫిబ్రవరి 22 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి): వేసవిలో ప్రజాదరణ పొందిన పానీయ నిమ్మరసం తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రాచుర్యం పొందిన సహజ పానీయంగా గుర్తింపు పొందింది. వేసవి కాలంలో దాహాన్ని తీర్చేందుకు చాలామంది నిమ్మరసం తీసుకుంటారని గృహిణులు చెబుతున్నారు. తక్కువ ఖర్చుతో సులభంగా తయారయ్యే ఈ పానీయం ఇంటింటా అందుబాటులో ఉంటుందని పేర్కొంటున్నారు. పోషక గుణాలు నిమ్మకాయలో విటమిన్ సి సమృద్ధిగా ఉండటంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. శరీరంలో విషపదార్థాలను బయటకు పంపడంలో కూడా ఇది సహాయపడుతుందని పేర్కొంటున్నారు. జీర్ణక్రియ మెరుగుపడటానికి నిమ్మరసం ఉపయోగకరమని వైద్యులు సూచిస్తున్నారు.

- బరువు నియంత్రణలో తోడ్పాటు

ఉదయం గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తాగడం వల్ల మెటాబాలిజం మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారికి ఇది ఉపయుక్తమని పేర్కొంటున్నారు. అయితే చక్కెర ఎక్కువగా కలపకుండా తీసుకోవాలని సూచిస్తున్నారు. పరిమిత మోతాదులోనే మేలు నిమ్మరసం ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ అధికంగా తీసుకుంటే కడుపు మంట, దంతాల పై పొర దెబ్బతినే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శుభ్రమైన నీటితో తయారుచేసి, పరిమితంగా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని పేర్కొంటున్నారు. సహజ రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలను అందించే నిమ్మరసం ప్రతి ఇంటి పానీయంగా కొనసాగుతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఆరోగ్యమైన నిద్ర శరీరానికి విశ్రాంతి, మనసుకు ప్రశాంతత



దెస్క్, ఫిబ్రవరి 22 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి): నిద్ర అవసరం ఎందుకు? ఆరోగ్యకరమైన జీవితానికి సరైన నిద్ర అత్యంత కీలకమని వైద్య నిపుణులు చెబుతున్నారు. రోజంతా శ్రమించిన శరీరం, మనసు పునరుత్తేజం పొందడానికి నిద్ర సహాయపడుతుందని పేర్కొంటున్నారు. సరైన నిద్ర లేకపోతే అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు తలెత్తవచ్చని హెచ్చరిస్తున్నారు.

- ఎంతసేపు నిద్ర అవసరం?

పెద్దలు సాధారణంగా రోజుకు ఏడు నుంచి ఎనిమిది గంటల నిద్ర పొందాలని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లలకు ఇంకా ఎక్కువ సమయం అవసరమని పేర్కొంటున్నారు. క్రమం తప్పకుండా ఒకే సమయానికి పడుకోవడం, లేవడం అలవాటు చేసుకుంటే శరీర గడియారం సరిగా పనిచేస్తుందని చెబుతున్నారు. నిద్రలేమి ప్రభావాలు నిద్ర సరిపోకపోతే గుండె జబ్బులు, మధుమేహం, ఊబకాయం వంటి సమస్యల ప్రమాదం పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. దీర్ఘకాలిక నిద్రలేమి మానసిక ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొంటున్నారు. మొబైల్, టీవీ వినియోగం ఎక్కువగా ఉండటం నిద్రను దెబ్బతీస్తోందని సూచిస్తున్నారు. మంచి నిద్రకు జాగ్రత్తలు పడుకునే ముందు భారమైన ఆహారం తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. గది ప్రశాంతంగా, చీకటిగా ఉండేలా చూడాలని సూచిస్తున్నారు. పడుకునే ముందు మొబైల్, టెలివిజన్ వినియోగాన్ని తగ్గించడం మంచిదని పేర్కొంటున్నారు. క్రమబద్ధమైన జీవనశైలితో ఆరోగ్యమైన నిద్రను అలవాటు చేసుకుంటే శరీరానికీ, మనసుకీ మేలు జరుగుతుందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

స్కిన్ అలర్జీ..నిర్లక్ష్యం చేస్తే
తీవ్రమయ్యే చర్మ సమస్య

దెస్క్, ఫిబ్రవరి 22 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి): చర్మంపై సాధారణంగా కనిపించే లక్షణాలు స్కిన్ అలర్జీ నేటి కాలంలో తరచుగా కనిపిస్తున్న చర్మ సమస్యగా వైద్యులు చెబుతున్నారు. దురద, ఎర్రబారడం, మచ్చలు, వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొంటున్నారు. కొందరికి చర్మం పొడిబారడం లేదా చిన్న గుబుర్లు రావడం కూడా జరుగుతుందని చెబుతున్నారు. అలర్జీకి కారణాలు ధూళి, పూల రేణువులు, కొన్ని ఆహార పదార్థాలు, సబ్బులు, కాస్మెటిక్ ఉత్పత్తులు వంటి కారణాల వల్ల అలర్జీ వచ్చే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. వాతావరణ మార్పులు, అధిక వేడి లేదా చలి కూడా చర్మాన్ని ప్రభావితం చేస్తాయని పేర్కొంటున్నారు. కొందరికి వంశపారంపర్య కారణాలు కూడా ఉండవచ్చని చెబుతున్నారు.

- తీసుకోవాల్సిన జాగ్రత్తలు

చర్మ అలర్జీ లక్షణాలు కనిపించినప్పుడు గోకడం మానుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చర్మాన్ని శుభ్రంగా, పొడిగా ఉంచడం అవసరమని సూచిస్తున్నారు. కొత్త సబ్బులు, క్రీములు వాడే ముందు జాగ్రత్తగా పరిశీలించాలని పేర్కొంటున్నారు. సమస్య తీవ్రమైతే చర్మ వైద్యుడిని సంప్రదించాలనని సూచిస్తున్నారు. సమయానికి చికిత్స అవసరం అలర్జీని నిర్లక్ష్యం చేస్తే అది మరింత పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. స్వయంగా మందులు వాడకుండా వైద్యుల సలహాతో చికిత్స తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు. సరైన పరిశుభ్రత, జాగ్రత్తలతో స్కిన్ అలర్జీని నియంత్రణలో ఉంచవచ్చని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఒంటరితనం ఆధునిక సమాజానికి నిశ్శబ్ద మహమ్మారి

- జనసంచారం మధ్య మనసుల వియోగం
- సాంకేతిక అనుసంధానం సంబంధాల బలహీనత
- కుటుంబ వ్యవస్థ మార్పులు, వలసలు భావోద్వేగ ఖాళీలు
- పరిష్కారం వ్యక్తిగతంలోనా? సామూహిక చైతన్యంలోనా?

దెస్క్, ఫిబ్రవరి 22 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి): ఆధునిక ప్రపంచం మనిషికి అపారమైన సౌకర్యాలను అందించింది. క్షణాల్లో ప్రపంచంతో అనుసంధానం, వేగవంతమైన రవాణా, అనేక అవకాశాలు ఇవి జీవన విధానాన్ని మార్చేశాయి. కానీ ఈ పురోగతితో పాటు మరో నిశ్శబ్ద సమస్య పెరుగుతోంది ఒంటరితనం. జనసంచారం మధ్య నివసిస్తున్నప్పటికీ మనసుల మధ్య దూరం పెరగడం ఒక విరుద్ధ పరిస్థితి. ఇది కేవలం వ్యక్తిగత సమస్య కాదు; సమాజ నిర్మాణాన్ని ప్రభావితం చేసే సవాల్. ఒంటరితనం అనేది ఒంటరిగా ఉండటం మాత్రమే కాదు. అది మనసులోని భావాలను పంచుకునే మనిషి లేకపోవడం. మన విజయాలను పంచుకునే, మన బాధలను అర్థం చేసుకునే, మన మాటలను వినే వ్యక్తి లేకపోవడం. వేగవంతమైన జీవనశైలిలో మనుషులు పనిలో మునిగిపోతున్నారు. సమయం విలువైనదిగా మారింది. కానీ సంబంధాలకు కేటాయించే సమయం తగ్గింది. ఈ మార్పు భావోద్వేగ ఖాళీని పెంచుతోంది. సాంకేతిక అనుసంధానం ఈ సమస్యను మరింత సంక్లిష్టం చేస్తోంది. సామాజిక మాధ్యమాల్లో వందలాది పరిచయాలు ఉన్నా, నిజమైన సాన్నిహిత్యం అరుదుగా మారుతోంది. లైకులు, స్పందనలు, సందేశాలు ఇవి తాత్కాలిక సంతృప్తిని ఇస్తాయి. కానీ అవి లోతైన అనుబంధాన్ని ఇవ్వలేవు. వాస్తవ ప్రపంచంలో కూర్చొని మాట్లాడే సంభాషణ, ఒకరిని ఒకరు వినే అలవాటు, అనుభూతులను పంచుకునే సంబంధాలు తగ్గిపోతున్నాయి.
కుటుంబ వ్యవస్థలో వచ్చిన మార్పులు కూడా ఒంటరితనాన్ని పెంచుతున్నాయి. సంయుక్త కుటుంబాల నుంచి చిన్న కుటుంబాల వైపు మార్పు జరిగింది. వృద్ధులు ఒంటరిగా జీవించే పరిస్థితులు పెరిగాయి. ఉద్యోగాల కోసం వలసలు పెరగడంతో కుటుంబ సభ్యులు వేర్వేరు నగరాల్లో, దేశాల్లో స్థిరపడుతున్నారు. భౌతిక దూరం భావోద్వేగ దూరంగా మారుతోంది. పిల్లలు, యువత కూడా డిజిటల్ ప్రపంచంలో ఎక్కువ సమయం గడుపుతూ ప్రత్యక్ష అనుబంధాలకు దూరమవుతున్నారు.
ఒంటరితనం మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఆందోళన, నిరాశ, నిస్సహాయత వంటి భావనలు పెరుగుతాయి. దీర్ఘకాలంలో శారీరక ఆరోగ్యానికీ హానికరం. గుండె సంబంధిత వ్యాధులు, నిద్రలేమి వంటి సమస్యలు కూడా ఒంటరితనంతో ముడిపడి ఉంటాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. అందుకే దీనిని



నిశ్శబ్ద మహమ్మారి అని పిలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే పరిష్కారం అసాధ్యం కాదు. సంభాషణే మొదటి అడుగు. కుటుంబంతో ప్రతిరోజూ కొంత సమయం గడపడం, స్నేహితులతో ప్రత్యక్షంగా కలవడం, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి అలవాట్లు బలమైన అనుబంధాలను పెంపొందిస్తాయి. విద్యాసంస్థలు, కార్యాలయాలు మానసిక ఆరోగ్యంపై చర్చలకు వేదికలు కల్పించాలి. ఒంటరితనం గురించి మాట్లాడటం బలహీనత కాదు; అది అవగాహనకు సంకేతం. సమాజ స్థాయిలోనూ చర్యలు అవసరం. వృద్ధుల కోసం సహాయ వేదికలు, యువత కోసం మద్దతు సమూహాలు, సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు ఇవి అనుబంధాలను పెంచగలవు. మానవ సంబంధాలు బలపడితేనే సమాజం బలపడుతుంది. సాంకేతికతను పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు; కానీ దాన్ని సమతుల్యంగా వినియోగించడం అవసరం. మొత్తంగా ఒంటరితనం ఆధునిక సమాజానికి పెద్ద సవాల్‌గా మారుతోంది. అభివృద్ధి ఎంత ఉన్నా అనుబంధాలు లేకపోతే జీవితం అసంపూర్ణం. మానవత్వం, సంభాషణ, సహకారం ఇవే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం. మనసుల మధ్య దూరాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత. సంబంధాలను కాపాడుకుంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది. ఒంటరితనాన్ని గుర్తించి, అవగాహనతో ఎదుర్కొంటేనే మన భవిష్యత్తు సమతుల్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవస్థలో మార్పులు కూడా ఒంటరితనానికి కారణం. సంయుక్త కుటుంబాల నుంచి చిన్న కుటుంబాల వైపు మార్పు చోటుచేసుకుంది. వృద్ధులు ఒంటరిగా జీవించే పరిస్థితులు పెరిగాయి. ఉద్యోగావకాశాల కోసం వలసలు పెరగడంతో కుటుంబ సభ్యులు వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడుతున్నారు. ఈ మార్పులు భావోద్వేగ దూరాన్ని పెంచుతున్నాయి.ఒంటరితనం మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఆందోళన, నిరాశ, నిద్రలేమి వంటి సమస్యలు పెరుగుతాయి. దీర్ఘకాలంలో శారీరక ఆరోగ్యానికీ దుష్ప్రభావం కలిగించవచ్చు. అందుకే ఈ సమస్యను వ్యక్తిగతంగా కాకుండా సామాజిక సమస్యగా చూడాల్సిన అవసరం ఉంది.పరిష్కారం అవగాహనలోనే ఉంది. కుటుంబంతో సమయం గడపడం, స్నేహితులతో ప్రత్యక్షంగా మమేకం కావడం, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి అలవాట్లు ఒంటరితనాన్ని తగ్గిస్తాయి. పాఠశాలలు, కార్యాలయాలు మానసిక ఆరోగ్యంపై చర్చలను ప్రోత్సహించాలి. సమాజంలో పరస్పర సహకారం పెరగాలి.మొత్తంగా ఒంటరితనం ఆధునిక సమాజానికి కొత్త సవాల్‌గా మారుతోంది. సాంకేతిక పురోగతి ఎంత ఉన్నా మానవ అనుబంధాలే నిజమైన బలం. మనసుల మధ్య దూరాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత. సంభాషణ, సహనం, అనుబంధం ఇవే ఒంటరితనానికి నిజమైన పరిష్కారం.

THARANGALU DAILY NEWS
సోమవారం, 23 ఫిబ్రవరి,2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

బట్టీలలో బూడితపాలవుతున్న బాల్యం

పట్టించుకోని సంబంధిత అధికారులు
ఇష్టారాజ్యంగా బట్టీల నిర్వహణ
కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించని వైనం
పత్తాలేని శిశుసంక్షేమ శాఖ అధికారులు
వ్యాపారులకు స్థానిక నాయకుల అండదండ..?
పలు రోగాలబారిన పడుతున్న చిన్నారులు
ఒరిస్సా, ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్రనుంచి కూలీలరాక
లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి
బట్టీలలో పనిచేసే వారి పిల్లలను స్థానిక పాఠశాలలో
చేర్పించాలనే నిబంధన తుంగలో తొక్కుతున్న అధికారులు

పాలేరు ఆర్పీ,22 ఫిబ్రవరి (తరంగాలు) : గ్రామీణ ప్రాంతాల్లోని ఇటుకల తయారీ వ్యాపారులు నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కూసుమంచి మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుకల తయారీ కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. వ్యవసాయ భూమిలో వ్యాపారం చేసుకోవడానికి (నాలా) రెవెన్యూ, మట్టి రవాణాకు గనులు, కూలీల గుర్తింపునకు కార్మికశాఖ అనుమతులు తప్పనిసరి. కానీ అవేమీ తమకు అవసరం లేదన్నట్లుగా లాభార్జనే ధ్యేయంగా వ్యాపారులు తమ పనితాము కానిచ్చేస్తున్నారు. ఇటుక బట్టీల వద్ద బాల బాలికలు పైతం పనులు చేస్తున్నప్పటికీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్తును వినియోగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

నిబంధనల పట్టింపే లేదు.. : కూసుమంచి మండలవ్యాప్తంగా 7నుంచి 10 వరకు ఇటుకల తయారీ వ్యాపారస్తులు బట్టీలను నిర్వహిస్తున్నారు. ఈ వ్యాపారానికి వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకోవాల్సి ఉంది. ఇటుకల తయారీకి గనులశాఖ, కార్మికులకు గుర్తింపు కార్డులతో పాటు బీమా సౌకర్యం కల్పించాల్సి ఉంటుంది. కానీ ఒక్కచోట కూడా నిబంధనలు పాటించడం లేదు. సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు మామూలుగా వదిలేయడం చర్చనీయాంశంగా మారింది.

బట్టీలలో బందీలుగా బాలబాలికలు : కూసుమంచి మండలంలోని తురకగూడెం రహదారిపక్కన, కూసుమంచి నడిబొడ్డున, జుజ్జులరావుపేట గ్రామంలో పదుల సంఖ్యలో ఒరిస్సా, మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాలకు చెందిన కూలీలు బతుకుదెరువు కోసం బట్టీలలో పనిచేసేందుకు పిల్లాపాపలతో సుమారు నలభై కుటుంబాల కూలీలు వచ్చారు. వారికి అన్నిరకాల సౌకర్యాలు బట్టీల నిర్వాహకులు కల్పించాలి. కానీ వారికి ఉండే చిన్నపిల్లల విషయంలో మాత్రం బట్టీ నిర్వాహకులు కానీ, సంబంధిత శిశుసంరక్షణకు సంబంధించిన అధికారులు కానీ కనీసం పట్టించుకోకపోవడంతో పిల్లల బాల్యం మొత్తం బట్టీలలో బందీగా మారి అనేక అనారోగ్యాలతో ప్రాణాపాయ స్థితికి చేరుతుంది.

నాయకుల అండదండలతో రెచ్చిపోతున్న వ్యాపారులు..

బట్టీలు నిర్వహిస్తూ వ్యాపారం చేసే వ్యాపారస్తులు స్థానికంగా ఉండే అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల సహకారంతో ఏలాంటి అనుమతులు లేకుండా..ఒకవేళ అధికారులు చుక్కతెగి పడినట్లుగా తనిఖీలకు వస్తే వెంటనే స్థానిక నాయకులతో వారికి ఫోన్ చేపించడం, లేకుంటే కానులకు కక్కుర్తి పడే వారికైతే అమ్యామ్యాలు ముట్టచెప్పి తమపని తాము కానిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.

ఐదేళ్ల చిన్నారిపై అత్యాచార యత్నం

తూర్పుగోదావరి జిల్లా యాదవోలు గ్రామంలో ఘటన
నిందితుడిపై కేసు నమోదు

తూర్పుగోదావరి, ఫిబ్రవరి 22 (తరంగాలు ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో మరో దారుణ ఘటన వెలుగుచూసింది. ఐదేళ్ల చిన్నారిపై 70 ఏళ్ల వృద్ధుడు అత్యాచార యత్నానికి పాల్పడిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యాదవోలు గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపాలపురం మండలం గోపవరం గ్రామానికి చెందిన నేకూరి ఎలీసా అనే వృద్ధుడు ఒక రైతు వద్ద పొగాకు బ్యారెన్‌లో క్యూరింగ్ పనుల కోసం వచ్చాడు. సాయంత్రం సమయంలో బ్యారెన్ సమీపంలో ఆడుకుంటున్న ఐదేళ్ల బాలికను ఒంటరిగా చూసి అత్యాచారయత్నానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాలిక ఏడుపు వినిపించడంతో సమీపంలో ఉన్న స్థానికులు అక్కడికి చేరుకుని ఘటనను అడ్డుకున్నారు. వెంటనే బాలికను రక్షించి గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్య పరీక్షల కోసం బాలికను అనుపత్రిలో చేర్పించినట్లు సమాచారం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. బాలికకు అవసరమైన వైద్య సహాయం, మానసిక పరిరక్షణ కల్పిస్తున్నామని పోలీసులు తెలిపారు.

అర్హులైన ప్రతి పేదవారికి న్యాయం జరుగుతుంది

ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో
ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక
గ్రామస్తులు అభైర్య పడొద్దు
బిఆర్ఎస్ నాయకులను నమ్మి
మోసపోకండి
గ్రామ పార్టీ అధ్యక్షుడు
మహబూబ్ ఖాన్

నర్సింహులపేట, ఫిబ్రవరి 22, తరంగాలు: మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం రామన్నగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరుగుతుందని రామన్నగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్ అన్నారు. గ్రామంలో కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఇల్లులు తిరిగి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామంటూ ఆధార్ కార్డులు ప్రజల నుండి తీసుకుంటున్నారు ప్రజలు ఎవరు వారికి ఇవ్వొద్దని గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బేతమల్ల వెంకన్న, కుజల సర్వన్, తోకల వెంకట్ రెడ్డి, కొండెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు గుండగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 22,తరంగాలు : దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా ఏటూరు నాగారం మండలం దేవాదులకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన సమీక్ష సమావేశంలో ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు.ఈ.కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, సీఎం సలహాదారు వేం నరేంద్రరెడ్డి, ఎంపీ బలరాం నాయక్, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి, వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది

హనుమకొండ ,22 ఫిబ్రవరి,(తరంగాలు): బాన్సువాడలో హిందువుల పై జరిగిన రాళ్లదాడి బాధితులను, అదేవిధంగా కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డిని పరామర్శించడానికి వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ను కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల సహాయంతో అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది.ఈ నిరంకుశ చర్యకు నిరసనగా ఆదివారం హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, రోడ్ పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కొలను సంతోష్ రెడ్డి మరియు రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.తెలంగాణలో నిన్న జరిగిన సంఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వ ఓటు బ్యాంక్ రాజకీయాలకు పరాకాష్ట అని, రాష్ట్ర పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం పార్టీకి తొత్తుగా మారిందని విమర్శించారు.1975లో ఇందిరా గాంధీ హయాంలో విపక్ష నేతల గొంతు నొక్కిన చీకటి రోజులను రేవంత్ సర్కార్ గుర్తు చేస్తోందని, రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోంది.బుజ్జగింపు రాజకీయాల కోసం హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం, ప్రశ్నించే వారిని లక్ష్యంగా చేసుకుని అక్రమ అరెస్టులకు పాల్పడుతోంది.ఒకవైపు చేతిలో రాజ్యాంగం పట్టుకుని నీతులు వల్లిస్తూనే, మరోవైపు రాజ్యాంగ స్ఫూర్తిని కాంగ్రెస్ కాలరాస్తోంది.బాన్సువాడలో హిందువుల ఇళ్లపై జరిగిన అమానుష దాడిని ఖండించాల్సింది పోయి, బాధితులకు మనోధైర్యం కల్పించడానికి వెళ్తున్న రాంచందర్ రావు ను అడ్డుకోవడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని, హిందూ సమాజం ఏకమైతే తమ ప్రభుత్వ పునాదులు కదులుతాయన్న భయంతోనే కాంగ్రెస్ ఇలాంటి కుటిల రాజకీయాలు చేస్తోంది, అరెస్టులతో బీజేపీ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా పదాధికారులు నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, బొమ్మపాని అనిల్, కొండెం రవీంద్ర రెడ్డి, కేతిపల్లి సంపత్ రెడ్డి, అరణ్య రెడ్డి, గొర్రె ఓం ప్రకాష్, కురిమిండ్ల సదానందం, కొల్లూరి అదిత్య సాయి, డివిజన్ అధ్యక్షులు కల్యాణ్, బాల్నే రేవంత్, ఉషా రెడ్డి, రఘుపతి, ఆడెపు రాజు, రాజ్ కుమార్, సిరికొండ కవిత, సంపత్, తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాన్సువాడ బాధితులను పరామర్శించడానికి
వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు
అరెస్ట్ అన్యాయం
బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను
సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండ
చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం
హాజరైన బిజెపి హనుమకొండ జిల్లా మాజీ
అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి